# కురిసెను హృదయములో తేనె జల్లులు..

**చిత్రం: నేను-నాదేశం (1973)**

**పాడినవారు: K J ఏసుదాస్, P సుశీల**

**గీతరచయిత: అంకిశ్రీ**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

కురిసెను హృదయములో తేనె జల్లులూ..

విరిసెను నాలోనే ప్రేమ మల్లెలూ!!

కురిసెను కన్నులలో పూలవానలూ..

విరిసెను నాలోనే ప్రేమ మాలలు!!

కురిసెను హృదయములో తేనె జల్లులూ..

విరిసెను నాలోనే ప్రేమ మాలలు!!

**చరణం 1:**

పగలే వెన్నెల మయము.. ఈ జగమే నందనవనము..

నా తలపులుపండే, వలపులు నిండే.. మోజులురేపె నాలో!!

మనసే ప్రేమాలయము.. అతిసుందర బృందావనము..

తొలిచూపుల నెలము, కలిసెను మనము.. ఆశలు రేగె నాలో!!

ఓ ప్రియా.. ఆ ఆ ఆ..

కురిసెను హృదయములో తేనె జల్లులూ..
విరిసెను నాలోనే ప్రేమ మాలలు!!

## చరణం 2:

పెదవులలో మధురిమలు.. నీ నడకలలో మగసిరులు..
అనురాగములొలికే తీయని పలుకే.. విందులు చేసె నాలో!!

కన్నులలో నయగారం.. నీ నడకలలో వయ్యారం..
ఆ నగవుల సొగసే రమ్మని పిలిచే.. తొందర చేసె నాలో!!

ఓ చెలీ.. ఈ ఈ ఈ

కురిసెను కన్నులలో పూలవానలూ..
విరిసెను నాలోనే ప్రేమ మల్లెలూ!!